

తెలుగుదేశం
ప్రజాగళం
రేపల్లె, వేమూరు నియోజకవర్గం
ఆంధ్రప్రజల భవిష్యత్తుకు భరోసానిస్తూ..
ప్రజాగళం కార్యక్రమానికి నేడు వేమూరు నియోజకవర్గం
కొల్లూరుకు మరియు రేపల్లె నియోజకవర్గానికి విచ్చేయుచున్న
మన ప్రియతమ నాయకులు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
స్వాగత సుమాంజలులు తెలుపుతూ...
ఈ బహిరంగ సభకు విచ్చేయుచున్న తెలుగుదేశం, జనసేన, బిజెపి అతిరధమహారధులకు,
నాయకులలకు, కార్యకర్తలకు, అభిమానులకు స్వాగతం - సుస్వాగతం
బహిరంగ సభలు : ది.12.04.2024
శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు వేమూరు నియోజకవర్గం కొల్లూరు అనంతబోగేశ్వరస్వామి గుడి (శివాలయం) సెంటర్ వద్ద
శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రేపల్లె ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద జరుగును.
నక్కా ఆనందబాబు
వేమూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
అనగాని సత్యప్రసాద్
రేపల్లె నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
తెన్నేటి కృష్ణప్రసాద్
బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఉమ్మడి ఎంపి అభ్యర్థి



లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు

టీడీపీలోకి వలసల పరంపర..

● నారా లోకేశ్ సమక్షంలో పలువురి చేరికలు

మంగళగిరి, ఏప్రిల్ 11: టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానన్న లోకేశ్ హామీకి నియోజకవర్గంనుంచి పెద్దఎత్తున స్పందన కనిపిస్తోంది. లోకేశ్ ఇస్తున్న ఈ నినాదానికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా టీడీపీలోకి చేరిపోతున్నారు. తాజాగా, ముఖ్యమంత్రి జగన్‌కు సన్నిహితునిగా వున్న ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టెపోగు బసవరావు కూడ టీడీపీ కండువాను కప్పుకున్నారు. ఆయనతోపాటు మరో పదిమంది అనుచరులు కూడా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ లోకేశ్ పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బసవరావు గతంలో జగన్‌కు సంఘీభావంగా ఇడుపులపాయ నుంచి విశాఖవరకు రెండువేల కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ విధానాలతో విభేదించి ఎస్సీ కమిషను సభ్యత్వానికి రాజీనామా చేశారు. చంద్రబాబు నేతృత్వంలోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని నమ్మి టీడీపీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. వీరితోపాటు తాడేపల్లి రూరల్ మండలం ఉండవల్లికి చెందిన లంకా భువన శేషగిరి, చరణ్, కె.ఫణిశర్మ ఆధ్వర్యంలో మరో ఇరవైమంది టీడీపీలో చేరిపోయారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమం కోసం గత టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దు చేసిన దళిత ద్రోహి జగన్‌రెడ్డని మండిపడ్డారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఇప్పటివరకు 188 దళితులు వూచకోతకు గురయ్యారన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబు వంటి వారిని పక్కన కూర్చోబెట్టుకుని జగన్ దళితుల ఆత్మభిమానాన్ని దెబ్బకొట్టారన్నారు. రోజూ రాష్ట్రంలో ఏదో ఒకచోట దళితులపై దాడులు కొనసాగుతూనే వున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక దళితులకు పూర్తి రక్షణ కల్పిస్తామని, దళితులపై దాడులకు తెగబడినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ హాయాంలో దళితులకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటిని తిరిగి పునరుద్ధరిస్తామని, ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతంచేసి స్వయం ఉపాధి రుణాలను అందజేస్తామని లోకేశ్ చెప్పారు.

వేడెక్కిన గురజాల రాజకీయం

పిడుగురాళ్ల, ఏప్రిల్ 11: రానురాను గురజాల రాజకీయం వేడెక్కుతుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల సవాల్ ప్రతిసవాల్‌తో రంజుగా మారింది. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి.. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విసిరిన సవాల్ వైసీపీ నేతలను ఖంగుతినిపించింది. ఈసారి ఎన్నికల్లో గెలవకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని యరపతి నేని సవాల్ విసిరారు. ఈసవాల్‌ను వైసీపీ అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి స్వీకరించాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కాసు మహేష్‌రెడ్డి కూడా 2019లో జరిగిందే రిపీట్ అవుతుందని, ఈ ఎన్నికల్లో తానే గెలిచి యరపతినేనిని గుంటూరు పంపిస్తానని, ఓడిపోతే తానూ రాజకీయాలనుంచి తప్పుకుంటానని కాసు మహేష్‌రెడ్డి ప్రతిసవాల్ విసరడం చర్చనీ యాంశంగా మారింది. మొత్తం మీద గురజాల రాజకీయ వాతావరణం హీటెక్కింది.

నేడు బొల్లాపల్లికి నారా భువనేశ్వరి రాక

బొల్లాపల్లి, ఏప్రిల్ 11: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని రేమిడిచర్లకు రానున్నారు. అక్రమ కేసులతో చంద్రబాబును జైలుకు పంపటాన్ని తట్టుకోలేక మనోవేదనతో మృతి చెందిన బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ వీరాభిమాని షేక్ హుస్సేన్ సాహెబ్ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించనున్నట్టు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మహమ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకం

● ముస్లింలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటాం

● పెమ్మసాని చంద్రశేఖర్, మొహమ్మద్ నసీర్



ఈద్గాలో ప్రార్థన చేస్తున్న పెమ్మసాని, నసీర్, డేగల

గుంటూరు,ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకమని గుంటూరు పార్లమెంటు కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత బస్టాండ్ సెంటర్లో మొమ్మడెన్ ఈద్గాహ్, ఆంధ్ర ముస్లిం కళాశాల ఈద్గాలో జరిగిన ఈద్- ఉల్- ఫితర్ ప్రత్యేక ప్రార్థనలో పెమ్మసాని, నసీర్, డేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ముస్లిం చిన్నారులతో ఫొటోలు దిగి సందడిచేశారు. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ అల్లా ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ముస్లింలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటూ వారి మనోభావాలకు భంగం కలవకుండా చూసుకుంటామని వారి సమస్యల పోరాటానికి ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటూ వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ముస్లింల సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు ప్రభుత్వం వల్లే సాధ్యమన్నారు. ముస్లింలను గౌరవించే పార్టీ టీడీపీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలంతా గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థిగా తనను, పార్లమెంట్ అభ్యర్థి అయిన పెమ్మసాని చంద్రశేఖర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని, ప్రజలకు సేవ చేసుకునే అదృష్టాన్ని తమకు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, సయ్యద్ ముజీబ్, సయ్యద్ షబ్బీర్, ఆరిఫ్, గుంటూరు తూర్పు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



ముస్లిం చిన్నారులతో ఫొటోలు దిగుతున్న పెమ్మసాని, నసీర్

ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

● సంగంజాగర్లమూడిలో పెమ్మసాని



మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, ఏప్రిల్11: మౌలిక సదుపాయాలు కల్పించుకుని పట్టణాలకు దీటుగా గ్రామాలను తీర్చిదిద్దుకుందామని రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లు మండలంలోని సంగంజాగర్లమూడిలో గ్రామస్తులు, పారిశ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో కనీస అభివృద్ధికి కూడా నోచుకోలేదని రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు రైతాంగానికి మేలు చేసేలా ప్రణాళికా బద్ధంగా ముందుకు నడుస్తామన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించే అన్నదాతల కుటుంబాలకు తామంతా అండగా నిలుస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయం దండగ అంటూ అన్నదాతలు పలు ప్రాంతాల్లో వ్యవసాయం చేయకుండా క్రాప్ హాలీడేస్ ప్రకటించిన తీరు తనను ఎంతో బాధించిందన్నారు. మరికొన్ని రోజులు ఓపికగా ఉంటే ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని రాష్ట్రానికి, రైతాంగానికి, అన్ని రకాల వృత్తిదారులకు మంచి జరగబోతుందన్నారు. తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయనాగలక్ష్మి, అన్నాబత్తుని జయలక్ష్మి పలువురు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


రేపు టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే రావి

● చంద్రబాబు సమక్షంలో ప్రత్తిపాడులో చేరేందుకు సన్నాహాలు



రావి వెంకటరమణ

గుంటూరు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మాజీ శాసనసభ్యులు రావి వెంకటరమణ శనివారం టీడీపీలో చేరనున్నారు. ఇప్పటికే ఆయన యువనేత నారా లోకేశ్‌ను కలిసి పార్టీలో చేరనున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ప్రజాగళంయాత్రలో భాగంగా టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈనెల 13న ప్రత్తిపాడులో జరిగే బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఈవేదికద్వారా వెంకటరమణ టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రమణ వైసీపీ పొన్నూరు ఇన్‌చార్జిగా వ్యవహరించి 2014 ఎన్నికల్లో ఆపార్టీ తరపున పోటీచేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించారు. ఆ ఎన్నికల్లో పొన్నూరు నుంచి గెలుపొందిన కిలారి రోశయ్యకు, రమణకు మధ్య సఖ్యత కుదరలేదు. ఇదే సమయంలో ఎమ్మెల్యే రోశయ్య వ్యవహారశైలి నచ్చక వైసీపీలోని ఒక వర్గం ఆయనపై తిరుగుబాటు చేసింది. అయితే ఈ గొడవలకు రమణను బాధ్యుడిగా చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి ఆయన వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు, పొన్నూరు టీడీపీ అభ్యర్థులు బి.రామాంజనేయులు, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌లు చొరవ తీసుకొని టీడీపీలో చేరేందుకు ఒప్పించి ముందుగా యువనేత లోకేశ్ వద్దకు తీసుకెళ్ళారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యం ఇస్తామని లోకేశ్ హామీ ఇవ్వటంతో అంగీకరించిన రమణ, చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరబోతున్నారు.



తమ పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి పార్టీలోనికి చేర్చుకుంటున్న బలసాని, పక్కనే వలంటీర్లు సర్కిల్ చేసిన వ్యక్తులు

వైసీపీలో ఉత్తుత్తి చేర్పులు

● తమ పార్టీ వారికే కండువాలు కప్పి డాబులు

● వైసీపీ అభ్యర్థితో వంగిపురం వలంటీర్లు చెట్టాపట్టాల్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11: తమ పార్టీలోకి పెద్ద ఎత్తున ప్రజలు చేరుతున్నారంటూ వైసీపీ నేతలు బీరాలు పలుకుతున్నారు.. అసలు విషయం ఏమంటే తమ పార్టీ వారికే కండువాలు కప్పి టీడీపీ, జనసేన పార్టీల నుంచి వచ్చారంటూ ఊదర గొడుతున్నారు. వివరాల్లోకి వెళితే ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని వంగిపురం గ్రామానికి చెందిన ముగ్గురు టీడీపీ నుంచి వైసీపీలో చేరుతున్నట్లు ఫొటోలు వచ్చాయి. ఈ ఫొటోలు చూసిన వంగిపురం గ్రామానికి చెందిన టీడీపీ నియోజకవర్గ తెలుగు యవత కార్యదర్శి శిఖా నవీన్‌తో పాటు పార్టీ నాయకులు బిత్తరపోయారు. ఈ ఫొటోలో కండువాలు కప్పుకుని ఉన్న తిరుమల అబ్రహం, వంగిపురపు రజనీష్, అద్దంకి వినోద్ కుమార్‌లు తొలి నుంచి వైసీపీలో ఉన్న వారే. వీరిని పార్టీలోనికి చేర్చే ఉత్తుత్తి కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన వలంటీర్లు వరగాని విజయబాబు, వడ్లమూడి గంగరాజు ఉన్నారు. వారిని తక్షణమే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

కామన్ పరీక్షల పేపర్ లీకు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 11: ఈనెల 6 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న 8, 9 తరగతుల కామన్ పరీక్షలకు సంబంధించి పరీక్ష పేపర్‌ను సమాధానాలతో సహా ఓ యూట్యూబర్ లీక్ చేసినట్టు పల్నాడుజిల్లా డీఈవో ఎం.వెంకటేశ్వర్లు 1వ పట్టణ ఎస్ఐకు బుధవారం రాత్రి ఫిర్యాదు చేశారు. బోర్డు సొల్యూషన్ యూట్యూబ్ వారు పరీక్షలకు సంబంధించి ప్రశ్నపత్రాలను, వాటి సమాధాన పత్రాలను యూట్యూబ్‌లో వెల్లడించారని, వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మణికంఠ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

పొన్నూరుటౌన్, ఏప్రిల్11: పట్టణ శివారులోని కట్టెంపూడి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన బి.జ్యోతి (26) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. గురువారం ఉదయం వ్యవసాయ పనుల కోసం పొన్నూరు మండలం మంచాల గ్రామానికి ఆటోలో వస్తుండగా గుంటూరు వైపు నుంచి వస్తున్న గుర్తు తెలియని కారు ఆటోను ఢీ కొంది. ప్రమాదంలో ఆటోలో నుంచి జారిపడిన జ్యోతి తీవ్ర గాయాలపాలైంది. గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ జ్యోతి మృతి చెందింది. ప్రమాదంపై రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

బస్సులన్నీ సిద్ధం సభకు..


● 1187 ఆర్టీసీ సర్వీసుల కేటాయింపు

● గురువారం మధ్యాహ్నమే తరలివెళ్లిన వైనం

● నడి ఎండలో ప్రయాణికులకు చుక్కలు..

● ప్రైవేటు వాహనాలే దిక్కు

గుంటూరు, ఏప్రిల్ 11: ముఖ్య మంత్రి జగన్ సేవలో ఆర్టీసీ తరిస్తోంది. ఆయన ఏర్పాటుచేసే సభలంటే చాలు ఆర్టీసీ అధికారులు డిపోల్లో ఉన్న బస్సులను తరలిస్తున్నారు. ఆర్టీసీ అధి కారులు ప్రయాణికుల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోవడంలేదు. సిద్ధం సభ ఎక్కడ జరిగినా అక్కడకు జనాల్ని తరలించేందుకు పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ పర్యటనలంటేనే సామాన్య ప్రజలతో పాటు ఆర్టీసీ ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. గతవారం నుంచి జరుగుతున్న సిద్ధం సభలకు ఉమ్మడి గుంటూరుజిల్లా పరిధిలోని డిపోల నుంచి పెద్ద సంఖ్యలో బస్సులను కేటాయించారు. దీంతో డిపోల్లో బస్సులు లేక.. ప్రయాణికులు ప్రత్యక్ష నర కాన్ని చవిచూశారు. తాజాగా శుక్ర వారం గుంటూరు సమీపంలోని ఏటు కూరు జాతీయ రహదారి వద్ద జరగనున్న మేమంతా సిద్ధం సభకు సంబంధించి జన సమీకరణ కోసం 1187 బస్సులను సిద్ధం చేశారు. గురువారం మధ్యాహ్నం నుంచే కేటాయిం చిన ఆయా బస్సులు గమ్యస్థానాలకు చేరుకున్నాయి. గుంటూరు జిల్లాలోని ఐదు డిపోల నుంచి 200 బస్సులు, నెల్లూరు 250, ప్రకాశం 210, పల్నాడు జిల్లా నుంచి 220, బాపట్ల 100, ఎన్టీఆర్ జిల్లా నుంచి మరో 100, కృష్ణా జిల్లా 107 మొత్తం 1187 సర్వీసులను తరలించినట్లు ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. బాపట్ల, రేపల్లె, వేమూరు, మంగళగిరి, తెనాలి, గుంటూరు-1, గుంటూరు-2, తాడికొండ, ప్రత్తి పాడుతో పాటు ఇతర నియోజకవర్గాల నుంచి జన సమీకరణ కోసం ఈ బస్సులను కేటాయించినట్లు సమాచారం. డిపోల్లో ఉన్న పల్లె వెలుగు సర్వీసులన్నీ సిద్ధం సభకు తరలించారు. సామాన్య ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఆర్టీసీ యాజమాన్యం ఏ మాత్రం వెనుకాడటం లేదు.



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాజధానిపై నిందలు వేయటం తగదు

● 1577వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, ఏప్రిల్ 11: రాజధాని అమరావతికి భూములు త్యాగం చేసిన రైతులను సీఎం జగన్‌రెడ్డి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1577వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు, ఇళ్ళ వద్ద నుంచి నిరసనలు ఆందోళనలు కొనసాగాయి. పలువురు రైతులు మాట్లాడుతూ అమరావతి రాజధానిని సీఎం జగన్‌రెడ్డి విస్మరించటం తగదన్నారు. జీవనాధారమైన భూములు రాజధాని కోసం ఇచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చి రాజధాని అమరావతిని మూడు ముక్కల ఆటతో అభివృద్ధిని అటకెక్కించిదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో

భార్యాభర్తలు మృతి



ప్రమాదానికి గురైన కారును పరిశీలిస్తున్న పోలీసులు

వినుకొండటౌన్, ఏప్రిల్ 11: ప్రమాదవశాత్తు కారు చెట్టును ఢీ కొనడంతో భార్యాభర్తలు మృతి చెందగా, ఒకరు గాయపడిన ఘటన మండలంలోని కొత్తపాలెం గ్రామసమీపంలో గురువారం జరిగింది. మృతుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల మండలం మునగాల గ్రామానికి చెందిన గంగారపురాజు(52), అతని భార్య శివలక్ష్మి(45), కుమారుడు రాజేష్‌కలిసి గుంటూరు నుంచి స్వగ్రామం నంద్యాలకు బ్యాంకు పనులపై కారులో వెళుతున్నాడు. కొత్తపాలెం సమీపంలో కారు చెట్టును ఢీకొనడంతో గంగారపు రాజు, శివలక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా, రాజేష్ కాళ్లు విరిగిపోయాయి. సమాచారం తెలుసుకున్న సీఐ ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను వినుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదుమేరకు కేసునమోదు చేశారు. పోస్టు మార్టం తర్వాత మృతదేహాలను అప్పగించారు.

కారులో నగదు మాయం.. ప్రమాదానికి గురైన కారులో ఉన్న రూ.లక్ష నగదు, మృతురాలి శరీరంపై బంగారు గొలుసు మాయమైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో దొంగిలించి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



చంద్రబాబు రోడ్‌షోకి స్థల పరిశీలన చేస్తున్న శ్రావణ్‌కుమార్, ఎమ్మెల్సీ మంతెన

రేపు తాడికొండలో చంద్రబాబు ప్రజాగళం సభ

తాడికొండ, ఏప్రిల్ 11: తాడికొండ నియోజకవర్గంలో ఈనెల 13న టీడీపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రజాగళం బహిరంగసభ జరుగుతుందని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ కూటమి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం తాడికొండ అడ్డరోడ్డు సెంటర్‌లోని నాలుగురోడ్ల కూడలి, తాడికొండలోని ప్రధాన రహదారి ప్రదేశాలను ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, సభ నిర్వహణ కమిటి కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వర్లు, గౌతమ్ టీడీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రోడ్ షో నిర్వహించి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పెదకూరపాడు, మంగళగిరి, నియోజకవర్గలకు దగ్గర తాడికొండ ఉండటం వలన ప్రజాగళం సభను ఏర్పాటు చేయటానికి షెడ్యూల్ ఖరారు చేసినట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, నేతలు కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, జీ. మధుసూధనరావు, ఎద్దూరి హనుమంతరావు, చిగురుపాటి అనూప్, నీలాల కృష్ణారావు, షేక్ సుభాని, సాంబశివరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూపర్ 6 పథకాల ప్రచారంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఐదేళ్లలో తొమ్మిది దఫాలు


కరెంటు చార్జీలు పెంచారు

● ఎన్నికల ప్రచారంలో చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 11: తన ఐదేళ్ల పాలనలో కరెంటు చార్జీలు పైసా కూడా పెంచని చంద్రబాబు కావాలో, తొమ్మిది సార్లు భారీ ఎత్తున విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ కావాలో నిర్ణయం తీసుకోవాల్సింది మీరేనని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని మెయిన్ బజారు 17వ వార్డులో ఎన్నికల శంఖారావం, సూపర్ - 6 పథకాల పై ప్రత్తిపాటి ప్రచారం నిర్వహించారు. వ్యాపార వర్గాలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సాధికార సారధులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి స్థాయిలో కరెంటు బిల్లులు పెంచిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో మరొకరు లేరన్నారు. రాష్ట్రం మొత్తం మీద సగటున ఏడాదికి రూ.10వేల కోట్లకు పైగా కరెంటు చార్జీలు బాదారంటే ప్రజలపై ఏ స్థాయిలో భారం వేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి విజయం తప్పనిసరి అని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త తోట రాజా రమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పొన్నూరుటౌన్, ఏప్రిల్11: ఇటీవల పొన్నూరు పట్టణంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు తెనాలి డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గురువారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో నిందితుడిని అరెస్టు చూపించారు. ఈ నెల 7వ తేదీన డీవీసీ కాలనీలో యాజలి గోపి హత్యకు గురైయాడు. హత్య కేసులో వల్లపు చైతన్యను అరెస్టు చూపించారు. యాజలి గోపి, చైతన్య మద్యం సేవించి గతంలో ఘర్షణ పడ్డారు. ఈ నేపథ్యంలో గోపి తనను హత్య చేస్తాడని అనుమానించిన చైతన్య మద్యం మత్తులో ఉన్న గోపిని రాయితో చితకబాది హత మార్చినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో అర్బన్ సీఐ టి.భాస్కర్, రాజ్‌కుమార్, రూరల్ సీఐ కోటేశ్వరరావు, ఎస్ఐ భార్గవ్‌లు పాల్గొన్నారు.



ఇంద్రప్రస్థం నాటిక బృందానికి బహుమతి అందచేస్తున్న అతిథులు, నిర్వాహకులు

ముగిసిన జాతీయస్థాయి నాటికల పోటీలు

● ఇంద్రప్రస్థం నాటికకు ప్రథమ బహుమతి

యడ్లపాడు, ఏప్రిల్ 11: యడ్లపాడు పుచ్చలపల్లి సుందరయ్య కళాపరిషత్, లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్‌లు సంయుక్తంగా ఈ నెల 7 నుంచి నిర్వహిస్తున్న జాతీయస్థాయి నాటికల పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. 7, 8 తేదీల్లో లింగారావుపాలెంలోని కళావేదికపైన, 9, 10 తేదీల్లో యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళాప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపైన పోటీలను నిర్వహించారు. వరుసగా నాలుగురోజులపాటు 11 నాటికలు ప్రదర్శించబడ్డాయి. అంతేగాకుండా నేడు రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాన్ని సూచించిన రైతే రాజు' నాటికను ప్రత్యేక ప్రదర్శనగా ప్రదర్శించారు. కళాకారులు తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నాలుగవరోజు పోటీలు ముగిసిన అనంతరం న్యాయ నిర్ణేతలు మల్లాది శివన్నారాయణ, చెరుకూరి సృజన, వినోదబాలలు విజేతల వివరాలను ప్రకటించారు. విజేతలకు అతిథులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు కృష్ణయ్య, కళాకారులు లక్ష్మీనారాయణ, జరుగుల రామారావు, కళాపరిషత్‌ల నిర్వాహకులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు, కట్టా శ్రీహరిరావు, ఎస్.కాళిదాసు, జె.శంకరం, ఎం.పద్మారావు, టి.సాంబశివరావు, కె.వీరాంజనేయులు, ఎం.సీతారామాంజనేయులు తదితరులు బహుమతులను అందజేశారు.

ఉత్తమ ప్రదర్శనగా 'ఇంద్రప్రస్థం'

అభినయ ఆర్ట్స్, గుంటూరువారు ప్రదర్శించిన 'ఇంద్రప్రస్థం' ఉత్తమ ప్రదర్శనతోపాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ప్రత్యేక నటుడు బహుమతులను గెలుచుకుంది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా వెలగలేరు ఆర్ట్స్ థియేటర్స్, వెలగలూరువారి 'రాత' ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోవడంతోపాటు ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. తృతీయ ఉత్తమ ప్రదర్శనగా తెలుగు కళాసమితి, విశాఖపట్నంవారి 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత.?' నాటిక నిలిచి తృతీయ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతలకు జ్ఞాపికలతోపాటు నగదు బహుమతిని నిర్వాహకులు అందచేశారు.

వ్యక్తిగత విభాగంలో.. వ్యక్తిగత విభాగంలో ఉత్తమరచయిత పొలుసుదాసు శ్రీనివాసరావు(రాత), ఉత్తమదర్శకులు ఎస్.రవీంద్రరెడ్డి(ఇంద్రప్రస్థం), ఉత్తమ రంగాలంకరణ పి.బాబూరావు(బంధం), ఉత్తమ సంగీత దర్శకులు పి.రీటా మోహన్ (బంధం), ఉత్తమ ఆహార్యం అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి 'మనస్విని' నాటికకు లభించాయి. ఉత్తమ నటీనటుల విభాగంలో 5, ఉత్తమ సహాయనటులు విభాగంలో ఐదురికి జ్ఞాపిక, నగదు బహుమతులు అందజేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.93 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156,167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

7

శుక్రవారం 12 ఏప్రిల్ 2024



● గుంటూరు : ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు



భక్తి శ్రద్ధలతో.. రంజాన్

● ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

● వేలాదిగా తరలి వచ్చిన ముస్లింలు



బాపట్ల ఇస్లాంపేట ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

బాపట్ల, ఏప్రిల్ 11: పవిత్ర రంజాన్ పండుగను గురువారం జిల్లా అంతటా ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో గురువారం ఈద్ ఉల్ ఫితర్ పర్వ దినాన్ని అట్టహాసంగా చేసుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసిన వారు దీక్ష లు విరమించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్ద జరిగే ప్రార్థనలకు చిన్నా పెద్ద తారత మ్యం లేకుండా భారీగా హాజరయ్యారు. ఒకరినొకరు పలక రించుకుంటూ, ఆలింగనాలు చేసుకుంటూ సందడి చేశారు. ఈద్గా మైదానాల వద్దకు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ప్రార్థనల అనంతరం రంజాన్ విశిష్ఠతను చాటిచెబుతూ మతపె ద్దలు ప్రత్యేక సందేశాలు ఇచ్చారు. పోలీసులు ఈద్గాల వద్ద బందోబస్తు నిర్వహించారు. పేదలకు అన్నదానం, వస్త్రదానం, ఫిత్రా అందజేశారు.

● నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణ నలుమూలల నుంచి ముస్లింలు ప్రార్థనలకు వేలాదిగా తరలి వచ్చారు. ప్రకాష్‌నగర్ వీధులు ముస్లింలతో కిటకిట లాడాయి. సాహి ఇమామ్ రజా ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రార్థనలకు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని పెదతు రకపాలెం, చినతురక పాలెం, ములకలూరు తదితర గ్రామాల్లో రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

● బాపట్లలోని పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఇస్లాంపేట, జమేదారుపేట ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, వివిధశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు.



మంగళగిరిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నారా లోకేశ్

ఏల్చూరులో వైసీపీ మూకల దాష్టీకం

● టీడీపీ ప్రచార రథంపై దాడి, ధ్వంసం

● డ్రైవర్, అడ్డుకున్న గ్రామస్తుడికి గాయాలు



వైసీపీ దాడిలో ధ్వంసమైన టీడీపీ ప్రచార రథం

సంతమాగులూరు, ఏప్రిల్ 11: మా ప్రాంతంలోనే ప్రచారం నిర్వహిస్తావా అని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో వైసీపీకి చెందిన రౌడీ మూకలు రెచ్చిపోయాయి. గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ప్రచార రథంపై దాడి చేసి ధ్వంసం చేశారు. దాడిలో వాహనం ముందు బంపరు, మైకు సెట్టు, డోర్లను ధ్వంసం చేశారు. డ్రైవర్ అన్నపాటి సునీల్‌కు గాయాలయ్యా యి. ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధుల్లో తిరుగు తున్న వాహనం ఏల్చూరు గ్రామానికి చెందిన ఓ సీనియర్ వైసీపీ నాయకుడు నివాసం ఉండే ప్రాంతానికి వెళ్లగా ఆ పార్టీకి చెందిన రౌడీమూకలు ప్రచార వాహనంపై దాడి చేశారు. డ్రైవర్‌పై దాడి చేసి టీడీపీ ప్రచార రథానికి వైసీపీ జెండాలను కట్టి రాక్షసా నందం పొందారు. అదేగ్రామానికి చెందిన విజయరెడ్డి దాడిని అడ్డుకుని డ్రైవర్‌ను కాపాడే ప్రయత్నం చేయగా ఆయనను చిత కబాది, అతడి బైక్‌ను సైడు కాలవలో పడేసి దుర్భాషలాడారు. సమాచారం తె లుసుకున్న టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజాగళం నేడే

● కొల్లూరు, రేపల్లెలో బహిరంగ సభలు

● చంద్రబాబు పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

● పెద్దసంఖ్యలో హాజరు కానున్న టీడీపీ శ్రేణులు

● ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అనగాని, ఆనందబాబు



బాబు పర్యటన ఇలా..

శుక్రవారం మధ్యాహ్నం హెలి కాప్టర్‌లో చంద్రబాబు కొల్లూరులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగతారు. అక్కడి నుంచి రోడ్డు మా ర్గంలో కొల్లూరుకు చేరుకుని ప్రజా గళం సభలో ప్రసంగిస్తారు. అనంత రం రోడ్డు మార్గంలో రేపల్లె ఎన్టీఆర్ సర్కి ల్‌కు చేరుకుని అక్కడ జరిగే సభ లో ప్రసంగిస్తారు. రాత్రికి రేపల్లెలోని టీడీపీ కార్యాలయంలో బస చేస్తారు. శనివారం ఉదయం పార్టీ నేతలతో సమీక్ష అనంతరం మధ్యాహ్నం తాడేపల్లికి రేపల్లెలోని హెలి ప్యాడ్ నుంచి వెళ్తారు.

వేమూరు, రేపల్లె, ఏప్రి ల్ 11: ఎన్నికల ప్రచా రంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం వే మూ రు, రేపల్లె నియోజకవర్గాల్లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఆయా కొల్లూరు, రేపల్లెలో జరిగే ప్రజాగళం బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను టీడీపీ నేతలు ఇప్పటికే పూర్తి చేశారు. మధ్యాహ్నం వేమూరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరులో బహిరంగ సభ జరగనుండగా, సాయంత్రం రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రజాగళం సభ జరగనుంది. ఒకే రోజు రెండు నియోజకవర్గాల పరిధిలో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. వేమూరు లోని బాపట్ల లోక్‌సభ టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు ఇంటి సమీపంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను గురువారం మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు పరిశీలించారు. హెలిప్యాడ్ వద్ద 500 మంది మహిళలతో చంద్రబాబుకు స్వాగతం ప లుకుతామని విజయ్‌బాబు తెలిపారు. వేమూరు నుంచి రోడ్డు మార్గంలో చంద్రబాబు కొల్లూరుకు వచ్చి అక్కడ శివాలయ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో ప్రసంగించనున్నారు. ఆయా ఏర్పాట్లను గురువారం ఆనందబాబుతో కలిసి రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య పరి శీలించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలతో పాటు తెనాలి పరిసర ప్రాం తాల



ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనగాని, చంద్రబాబు భద్రతా సిబ్బంది

నుంచి భారీగా జనసమీకరణ చేయాలని నాయకులకు ఆనంద బాబు సూచించారు. పెద్ద సంఖ్యలో ప్రజాగళం సభకు తరలి వచ్చే కూటమి శ్రేణులు, టీడీపీ అభిమానులకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆనందబాబు తెలిపారు. చంద్రబాబు అనుమతిస్తే వేమూరులో హెలికాప్టర్ దిగిన వెంటనే మహి ళలతో ఇష్టాగోష్టిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజాగళం సభ విజయవంతంపై ఆనందబాబు భట్టిప్రోలు, చుండూరు, అమృతలూరు, వేమూరు తదితర ప్రాంతాల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు.

రేపల్లెలోనే రాత్రి బస

ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ప్రజాగళం సభ అనంతరం చంద్రబాబు రాత్రి బస రేపల్లె లోనే ఉంటుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఉప్పూడి రోడ్డులోని హెలిప్యాడ్, ఎన్టీఆర్ సర్కిల్ సభా ప్రాం గణాన్ని గురువారం ఆయన పరిశీలించి ఏర్పాట్లపై నాయకు లకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. నాయకులు, కార్యకర్త లు, అభిమానులు భారీగా పాల్గొని చంద్రబాబు పర్యటనను వి జయవంతం చెయ్యాలని కోరారు. సభ అనంతరం టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు రాత్రికి బస చేస్తారని తెలిపారు.

వేమూరులో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రి ఆనందబాబు, మాజీ ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య, అధికార పార్టీ ప్రతినిధి విజయబాబు



పోలీసుల పేరుతో.. సైబర్ క్రైమ్


● టెలికమ్యూనికేషన్స్ నుంచి అంటూ ఓ మహిళ ఫోన్

● సెక్స్ స్కాండల్, మనీ లాండరింగ్ చేసినట్లు అభియోగాలు

● మహారాష్ట్ర పోలీస్ ఐడీ స్కైప్ ద్వారా లైన్‌లోకి తీసుకుని బేరాలు

● చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్ కాల్‌గా గుర్తించిన బాధితుడు





గుంటూరు, ఏప్రిల్ 11: సైబర్ నేరగాళ్లు సరికొత్త మో సాలకు తెర తీశారు. ఓటీపీలు, టాస్కులు వంటి నేరాలపై ప్రజల్లో అవగాహన కలగడంతో రూటు మార్చి పోలీసుల పేరుతో భయభ్రాం తులకు గురి చేసి వీడియో కాల్ చేసి నగదు బదిలీ చేయాలని మోసాలకు పాల్పడు తున్న ఘటన గుంటూరులో తాజాగా వెలుగు చూసింది. లోక్‌సత్తా సంస్థ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గుంటూరుకు చెందిన కొత్తా సూర్య చివరి క్షణంలో అప్రమత్తమై ఫేక్‌కాల్‌గా గుర్తించి సైబర్ క్రైమ్ నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబం ధించిన వివరాలు.. ఓ అపరిచిత మహిళ ఫోన్ చేసి తాను డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూని కేషన్స్ (డీవోటీ) నుంచి మాట్లాడుతున్నట్లు సూర్య కు చెప్పింది. ఆధార్ కార్డుతో లింకైన మరో ఫోన్ నెం బరుపై కేసు నమోదైందని చెప్పి కాల్‌ను ముంబై పోర్ట్ పోలీసులకు బదిలీ చేసింది. నగ్న వీడియోల లింకులు పంపారని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారని, మీ పేరు మీద 24 కేసులున్నాయి తాను మీపై నమోదైన కేసులకు ఇన్‌చార్జినని ఓ వ్యక్తి సూర్యకు చెప్పాడు. అయితే ఆ నెంబర్ తనది కాదని, తానెప్పుడూ ముంబైలో సిమ్ తీసు కోలేదని చెప్పగా మీ పేరుతో ఈ నెంబర్ ఉందని దీని ద్వారానే అనేక నేరాలు జరిగాయని అందు వల్ల మీరు ఒకసారి ముంబై పోర్ట్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని చెప్పాడు. అయితే ప్రస్తుతం తాను వేరే పెళ్లి హడావుడి లో ఉన్నందున తర్వాత వస్తానని సూర్య బదులి చ్చారు. స్కైప్ ద్వారా స్టేట్మెంట్ ఇవ్వాలని, మహా రాష్ట్ర పోలీస్ 236 అనే స్కైప్ ఐడీ ద్వారా లైన్‌లోకి రావాలని చెప్పాడు. దీంతో సూర్య ఆ ఐడీ ద్వారా స్కైప్‌లో వారితో వీడియో కాల్‌లోకి వారు చెప్పినట్లు కనెక్ట్ అయ్యాడు. ఈ క్రమంలో వ్యక్తిగత వివరాలు అడుగుతూనే.. నెంబరు మీది కాదంటున్నారు, ఏ నేరం చేయలేదంటున్నారు కాబట్టి ఒకసారి సైబర్ క్రైమ్ వారిని సంప్రదించి కేసు క్లోజ్ చేస్తానని చెప్పి వైర్లెస్ సెట్ ద్వారా పోలీసు అధికారుల తరహాలో మాట్లాడుతున్నట్లు అతడు మాట్లాడాడు.

సూర్య ఆధార్ కార్డు నెం బర్ తీసుకుని మనీ లాండరింగ్ వంటి మరో రెండు కేసులు నమోదయ్యాయని అతడు చెప్పాడు. గతంలో జెట్ ఎయిర్ వేస్ ఎండీ నరేష్ గోయల్ ఆస్తులపై దాడి చేసిన సమయంలో అక్కడ లభించిన వాటిలో మీ ఏటీఎం కార్డు కూడా లభించిందని, మీ పేరుతో ముంబై కెనరా బ్యాంకులో అకౌంట్ ఉందని దాని ద్వారా రెండు కోట్ల లావాదేవీలు జరిగాయని బెదిరించాడు. ఆ కేసుకు తానే ఇన్‌చార్జినంటూ పోలీస్‌స్టేషన్ వివరాలు తీసుకుని నల్లపాడు పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారని బెదిరించాడు. తాను పెళ్లి హడావుడిలో ఉన్నానని సూర్య చెప్పగా.. లైన్లో ఉండండని చెప్పిన అతడు పక్కకు వెళ్లి ఓ అధికారితో మాట్లాడినట్లు మాట్లాడి మళ్లీ లైన్‌లోకి వచ్చి సరే మూడు రోజుల వరకు మీకు వెసులుబాటు ఇవ్వాలంటే వెంటనే తాము పంపే అకౌంట్‌కు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ పంపాలని ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతా నెంబరు పంపాడు. అయితే తన ఫోన్లో చార్జింగ్ అయిపోతుందని ఇంటికి వెళ్లిన తర్వాత డబ్బు పంపిస్తానని సూర్య చెప్పగా ఫోన్‌లైన్లో ఉన్న వ్యక్తి సరేనన్నాడు. ఆ తర్వాత అనుమానం వచ్చిన సూర్య వెంటనే ముంబైలో ఉన్న తన స్నేహితుడికి ఫోన్ చేసి అడగ్గా ఇదే తరహాలో ఇటీవల అనేక మోసాలు జరిగాయని తనకు కూడా ఇలాంటి ఫేక్ కాల్ వచ్చినట్లు అతను చెప్పారు. దీంతో సూర్య ఇండస్ ఇండ్ బ్యాంకు వారిని సంప్రదించగా ఆ బ్యాంకు ఖాతా ముంబైదే గాని అయితే ఇప్పటికే పలువురు మోసపోయినట్లు చెప్పారు. ఆ మూఠా కేసుల పేరుతో సీబీఐ, ఈడీ అధికారులమని సినిమా సెట్టింగ్‌లు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి ఫోన్లు చేసి డబ్బు దోచుకుంటున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈ తరహా కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని, అప్రమత్తంగా ఉండాల ని పోలీసులు కోరుతున్నారు.



కొలకలూరులో శివరామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న భువనేశ్వరి

రాక్షస పాలకులను గద్దె దించాలి

● నిజం గెలవాలి యాత్రలో నారా భువనేశ్వరి

● వేల్పూరు, కొలకలూరులో బాధిత కుటుంబాలకు పరామర్శ

వేల్పూరు(శావల్యాపురం), ఏప్రిల్ 11: రాష్ట్రంలో రాక్షస పాలన ఉంది. రాక్షస ప్రభుత్వం రాజ్యమేలుతుంది. ప్రజలను నరకడం, హింసించడం తప్ప వైసీపీ గూండాలకు మరేదీ తెలియదు. అలాంటి పాలకులను గద్దె దించాలి. బావితరాలు, రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ ఓటును ఆయుధంగా మలుచుకుని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి.. అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనే శ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలివాలి కార్యక్రమంలో భాగంగా గురువా రం ఆమె శావల్యాపురం మండలం వేల్పూరు, తెనాలి మండలం కొలక లూరులో పర్యటించారు. చంద్రబాబు అరెస్టు సమయంలో గుండెపోటుతో మృతిచెందిన వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగుయువత సభ్యుడు బోయపాటి మణకంఠ, కొలకలూరులో దాచేపల్లి శివరామయ్య కుటుంబస భ్యులను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా వేల్పూరు కళా మందిర్ సెంటర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలను ఉద్దే శించి ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ పులిబిడ్డలే పచ్చసైనికులని, వారంతా సైకిల్‌ను తొక్కుకుంటూ ముందుకెళ్లి టీడీపీ జండాను రెపరెపలాడించా ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు నిర్బధించారని, అందుకే ఎప్పుడూ బయటకు రాని తాను మహిళా శక్తిని చాటేందుకు నిజాన్ని గెలిపించేందుకు కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న టీడీపీ నేత మన్యం సుబ్బయ్యను కిరాతంగా పొట్టనబెట్టుకున్నారన్నారు. జై జగన్ అనమంటే జై చంద్రబాబు అన్నందుకు మాచర్లలో చంద్రయ్యను దారుణంగా చంపా రన్నారు. తాగునీరు అడిగినందుకు హంసవేణి అనే మహిళకు రెండు కళ్ళు పీకేశారని, నందికొట్కూరులో ముస్లిం మహిళను వైసీపీ నాయకులు అవహేళన చేశారన్నారు. వైసీపీ రాక్షస పాలనలో 30,196 మంది మహి ళలు కనిపించకుండా పోయారని తెలిపారు. చంద్రబాబు కోసమో, లోకేశ్ కోసమో తాను కార్యకర్తల మధ్యకు రాలేదని, ప్రజాస్వామ్యం నిలబడాలని, రాష్ట్రాన్ని అరాచకాలకు, అక్రమాలకు అడ్డాగా మార్చిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకే కార్యకర్తల మధ్యకు వచ్చానన్నారు. సూపర్‌సిక్స్ పథకా లతో మహిళలకు, రైతులకు, యువతకు మేలు జరగనుందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జడ్పీటీసీ పారా హైమావతి, టీడీపీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



వేల్పూరులో మణికంఠ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న భువనేశ్వరి

బాపట్ల వార్తలు

• బాపట్ల • వేమూరు • రేపల్లె

పిట్టలవానిపాలెంలో జయహో బీసీ కార్యక్రమం

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 11 : రాష్ట్రంలోని బీసీలందరూ చంద్రబాబునాయుడుకు మద్దతు ప్రకటించి టీడీపీకి పట్టం కట్టాలని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ అన్నారు. పిట్టలవానిపాలెం టీడీపీ కార్యాలయంలో గురువారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాగళం సభ విజయవంతం చేయాలి : ఆనందబాబు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, ఏప్రిల్ 11: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పాల్గొనే ప్రజాగళం సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీమంత్రి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో గురువారం నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా జనసమీకరణ వివరాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం కొల్లూరు శివాలయం సెంటర్లో జరగనున్న ప్రజాగళం సభకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విచ్చేస్తున్నారన్నారు. టీడీపీ శ్రేణులు, జన సైనికులు, బీజేపీ నాయకులు సమన్వయం తో ప్రజాగళం సభను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, నాయకులు వేములపల్లి జగన్నాథరావు, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, తిరుపతిబాబు, నీలా జోజిబాబు, ఆదిన బసవపున్నయ్య, వామనపల్లి కోటేశ్వరరావు, శివకుమార్ పాల్గొన్నారు.

అమృతలూరు, ఏప్రిల్ 11: కొల్లూరులో సాయంత్రం 3గంటలకు జరిగే ప్రజాగళం సభకు చంద్రబాబు విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు సభ విజయవంతంపై దిశా నిర్దేశం చేశారు. సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చుండూరు ఏప్రిల్ 11: చుండూరులో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పాల్గొంటున్న ప్రజాగళం బహిరంగసభను విజయవంతం చేయడానికి ప్రతిగ్రామం నుంచి పెద్దసంఖ్యలో సభకు హాజరుకావాలని మండల, గ్రామ తెలుగుదేశం, జనసేన నాయకులు పూర్తి బాధ్యత తీసుకుని కార్యకర్తలు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో

వేమూరు, ఏప్రిల్ 11: వేమూరులోని టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మధ్యాహ్నం మూడు గంటలకు హెలికాప్టర్ ద్వారా చేరుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను రేపల్లె ఆర్డీవో హేలా షారోన్ గురువారం పరిశీలించారు. ఆమె అగ్నిశాఖల అధికారులతో మాట్లాడి తగిన సూచనలు ఇచ్చారు.

చెరుకుపల్లి, ఏప్రిల్ 11: నేడు రేపల్లె ఎన్టీఆర్ బొమ్మ వద్ద ప్రజాగళం సభలో చంద్రబాబునాయుడు పాల్గొంటారని టీడీపీ మండలాధ్యక్షుడు ఎం రామ్మకృష్ణ అన్నారు. సభను విజయవంతం చేయాలని కోరారు.

కొల్లూరు, ఏప్రిల్ 11: టీడీపీ, జనసేన, బీజేపీ ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో మండల పరిధిలోని 24 గ్రామాల టీడీపీ, జనసేన ముఖ్య నాయకులతో ఆయన భేటీ అయ్యారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నేత ఊసా రాజేష్, టీడీపీ నేతలు మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన ప్రసాద్, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాగళం బహిరంగ సభకు వచ్చే నాయకులు, కార్యకర్తల వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు మూడు ప్రాంతాలను ఎంపిక చేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు మైనేని తెలిపారు.

మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయం

● కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి


పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

బాపట్ల, ఏప్రిల్ 11 : మహాత్మాజ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయమని టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. పూలే జయంతి కార్యక్రమాన్ని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి గురువారం నిర్వహించారు. కొత్తబస్టాండ్‌లోని పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పూలే విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకుడు వేగేశన రాకేష్ వర్మ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కళ్ళం హరినాధరెడ్డి, జివిఎల్ మోహన్‌గౌడ్, భీమా లీలాకృష్ణ, వీరయ్యనాయుడు, మందపాటి ఆంద్రేయ, బి.బాబునాగేంద్ర, మామిడి రమేష్, బి.కృష్ణచైతన్య, బ్రహ్మాండం బాలనారాయణ పాల్గొన్నారు.

● బాపట్ల ఏప్రిల్ 11 : సామాజిక ఉద్యమకారుడిగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే చిరస్మరణీయులని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. పూలే జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసి ఆయన పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో సీహెచ్ సత్తిబాబు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● మహాత్మాజ్యోతిరావుపూలే జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ తెలిపారు. పూలే జయంతి కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఆయన పటానికి పోలీసు అధికారులతో కలిసి అడిషనల్ ఎస్పీ పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, సెబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, ఐటికోర్ ఎస్సై నాయిబ్ రసూల్ పాల్గొన్నారు.

● రేపల్లె, ఏప్రిల్ 11: పీడిత వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేసిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తప్పక కృషి చేయాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ఉప్పూడి రోడ్‌లోని టీడీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడు తూ బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, గోగినేని పట్టాభిరామారావు, దివి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

● అమృతలూరు, ఏప్రిల్ 11: సామాజిక ఉద్యమకారుడిగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి పూలే అని నక్కా ఆనందబాబు కొనియాడారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యలవర్తి బ్రహ్మానందం, కొత్తపల్లి రవీంద్రబాబు, మట్లపూడి జయపాల్, బొంతా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దేశసమగ్రతను కాపాడాల్సిన బాధ్యత అధికారులదే : దీపక్‌మిశ్రా

బాపట్ల, ఏప్రిల్ 11 : దేశ సమగ్రత సౌభ్రాతత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్‌మిశ్రా అన్నారు. ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు, భద్రతా అంశాలను పరిశీలించేందుకు గురువారం జిల్లాకు విచ్చేసిన ఆయన పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందన్నారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల ప్రణాళికను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా వివరించారు. జిల్లాలో సాధారణ పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిస్థితులను ఆయన దృష్టికి తెచ్చారు. పలుకేసులలో నేరచరిత్ర ఉన్నవారిని, అల్లర్లు, గొడవలు చేయటానికి అవకాశం ఉన్న రాజకీయపార్టీలకు చెందిన వారిని బైండోవర్ చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టులు, పోలీసుభద్రతా ఏర్పాట్లపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నివేదించారు. సమావేశంలో అడిషనల్ డీజీపీ డాక్టర్ శంఖబ్రతాబాగ్చి, సర్వశ్రేష్ఠత్రిపాఠి, జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వరరావు, డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ మెరైన్‌ను టచ్ చేసి చూడు నేనేంటో చూపిస్తా

● టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ


ప్రచారంలో మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఏప్రిల్ 11 : దమ్ముంటే నా రాయల్‌మెరైన్ కంపెనీని టచ్ చేసి చూడు నేను ఏమిటో చూపిస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ఎమ్మెల్యే కోనా రఘుపతికి సవాల్ విసిరారు. ఓటమి భయంతో ఎమ్మెల్యే కోన రఘుపతి ఆవేదనతో, ఆవేశంతో మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గోపాపురం, పూండ్ల, మర్రిపూడి, ఈతేరు, చుండూరుపల్లి ప్రాంతాలలో నరేంద్రవర్మ పర్యటించారు. అడుగడుగున మహిళలు హారతులు పట్టి తిలకందిద్ది గెలిపించుకుంటామని హామీనిచ్చారు. ఆయా ప్రాంతాల ప్రజలను ఉద్దేశించి నరేంద్రవర్మ మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించి 3 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నానని, ఏడాదికి రూ.10 కోట్లు ఆదాయపన్నుశాఖకు కడుతున్నానని చెప్పారు. ఇసుక అక్రమాలలో కోన వాటా ఎంత అని ప్రశ్నించారు? పోలీసుస్టేషన్‌కు కంటే ముందు జనం సెటిల్‌మెంట్ కోసం కోన ఇంటికి రావాలా అని అన్నారు. ఇంటికి ప్లాన్ కావాలన్న, లేఅవుట్‌లకు అనుమతులు కావాలన్న ఎమ్మెల్యే రఘుపతిని కలవాలని అధికారులు చెప్పేమాట వాస్తవం కాదా అన్నారు. రాబోయే ఎన్నికలలో నీ ఓటమి ఖాయమని ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ, నాయకులు దండమూడి సంధ్యారాణి, సంసోన్, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, అప్పసాని మహేంద్ర, చౌదరి, నన్నం మాణిక్యారావు, అంజిరెడ్డి, రమేష్, సుబ్బరాజు, పౌలు, మండలపార్టీ మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణమ్మ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన మాజీ వైస్ చైర్మన్

బాపట్ల,ఏప్రిల్ 11 : మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నర్రా వెంకటసర్వేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన సర్వేశ్వరరావు కొంతకాలంగా తటస్థంగా ఉంటూ వచ్చారు. టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ పోటీ చేస్తుండటంతో తిరిగి టీడీపీలో చేరారు. నరేంద్రవర్మ ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

రేపల్లె, ఏప్రిల్ 11: నియోజకవర్గంలో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జామియా పెద్దమసీద్, మదీనా మసీద్, లక్ష్మీటాకీస్ సెంటర్లోని మర్కస్ మసీద్, పెనుమూడి రోడ్‌లోని మదీనా మసీద్‌లలో ప్రార్థనలు చేసి ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గురువారం మోర్లవారిపాలెంరోడ్‌లోని ఈద్గాలో రేపల్లెలోని ముస్లింలు పట్టణంలో ర్యాలీగా ఈద్గాకు వెళ్ళి పార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధరరావు, రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస్‌రావులు, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున్‌రావు, వైసీపీ అభ్యర్థి ఈవూరి గణేష్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లోని ఈద్గాలలో పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రార్థనలను నిర్వహించుకున్నారు.


రేపల్లె ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

టీడీపీ, వైసీపీ నాయకుల ఆత్మీయ పలకరింపులు

రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాలో ముస్లింలు నిర్వహించే ప్రార్థనలకు టీడీపీ, వైసీపీ నాయకులను ఆహ్వానించారు. రెండు పార్టీల నాయకులు అక్కడకు చేరుకోవడంతో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, రాజ్యసభసభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, గణేష్ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

● భట్టిప్రోలు, ఏప్రిల్ 11: మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు, అద్దేపల్లి, వేమవరం, ఐలవరం, పల్లెకోన గ్రామాల్లో పండుగను తెలియజేస్తూ ప్రవచనం గావించారు.

● వేమూరు, ఏప్రిల్ 11: మండలపరిధి గ్రామాల్లోని ముస్లింలు గురువారం రంజాన్ పండుగను భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఇమామ్లు, మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను తెలిపారు. వేమూరులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ముస్లిం విభాగం నేతల ఆధ్వర్యంలో గురువారం రంజాన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ విజయబాబు రంజాన్ కేక్ కట్ చేశారు.

● చుండూరు ఏప్రిల్ 11 : మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. యడ్లపల్లి, చినపరిమి, మోదుకూరు, చుండూరులో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

● కొల్లూరు, ఏప్రిల్ 11: ముస్లింలు స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రాప వెళ్లే మార్గంలో ఉన్న ఈద్గా వద్దకు ముస్లింలు సామూహికంగా తరలివెళ్లి అక్కడ ప్రార్థనల్లో పాల్గొన్నారు. కబరస్థాన్‌కు వెళ్లి పెద్దల సమాధులను దర్శించుకుని పూలు ఉంచి ప్రార్థనలు చేశారు.

● పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 11 : : పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకొని పిట్టలవానిపాలెం మండల వ్యాప్తంగా గురువారం ఆయా ఈద్గాల వద్ద, వివిధ మసీదులలో ముస్లింలు ఈదుల్ ఫితర్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని చందోలు, ఖాజీపాలెం, పిట్టలవానిపాలెం తదితర గ్రామపంచాయతీలకు చెందిన ముస్లింలు రంజాన్‌ను పురస్కరించుకొని ప్రత్యేక నమాజ్‌లు ఆచరించారు.

● కర్లపాలెం, ఏప్రిల్ 11 : మండలంలోని ముస్లింలు రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కర్లపాలెంలోని ఈద్గా, దండుబాటులోని ఈద్గా, ఇస్లాంపేటలోని మసీదు, నాగరాజుపాలెం, గణపవరం, కర్లపాలెం పాతూరు, నల్లమోతువారిపాలెం, పేరలి గ్రామాలలోని మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా కర్లపాలెంలోని అబ్దుల్‌కలాం ఫౌండేషన్ టీమ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాసంక్షేమం కూటమితోనే సాధ్యం

- చెత్తపై పన్నువేసిన సీఎంకు గుణపాఠం చెప్పాలి
- అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్


రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన తిమ్మనపాలెం వైసీపీ నాయకులు

అద్దంకి, ఏప్రిల్ 11: చెత్తపై పన్ను వేసిన చెత్త సీఎం జగన్మోహనరెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి అద్దంకి పట్టణంలోని 7వ వార్డులో ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి పట్టణంలో టీడీపీ హయాంలో 90 శాతం పూర్తయిన టిడ్కో ఇళ్ళకు ఇంతవరకు మోక్షం లేదన్నారు. రూ.82 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదన్నారు. సీఎం జగన్ సిద్ధం అని తిరుగుతున్నారు కాని ప్రజలు మాత్రం ఓడించటానికి సిద్ధం అయ్యారన్నారు. అప్పులలో రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని, కొనఊపిరి తో ఉన్న రాష్ట్రాన్ని ఎన్డీఏ కూటమి ఆక్సిజన్‌లా బతికిస్తుందన్నారు. రాజధాని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు కేంద్రం సహకారంతో పూర్తి చేయటంతో పాటు, పాలనను గాడిలో పెట్టడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ నుంచే పెంచిన పెన్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు. వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. వైసీపీ దుర్మార్గపు పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, సీతమ్మ, పిన్నింటి శ్రీదేవి, బోడెంపూడి కొండలు, రావిపాటి హరి, మాదాల రామాజంనేయులు, నర్రా శ్రీనివాసబాబు, బిళ్ళపాటి రామాంజనేయులు, ఎనుమల శ్రీను, ఎనిగండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు.


ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన అంబడిపూడి బీసీ కాలనీ వాసులు

టీడీపీలో చేరిన అంబడిపూడి బీసీ కాలనీవాసులు

బల్లికురవ, ఏప్రిల్ 11: మండలంలోని చినఅంబడిపూడి బీసీ కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను చిలకలూరిపేటలోని ఆయన స్వగృహంలో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. కాలనీకి చెందిన కోవూరి ప్రభాకరరావు, సుబ్బారావు, రాజు, రవిబాబు, ఆలకుంట శ్రీనివాసరావు తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే రవికుమార్ వారికి పార్టీ కండువాలు మెడలో వే సి రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు దద్దాల అం జయ్య, మండలపు సుధాకర్, పల్లపు కోటిస్వామి, కోవూరి చిన అంకమ్మ, ముత్యాలు, పల్లపు శ్రీను, వీరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన తిమ్మనపాలెం సర్పంచ్, వైసీపీ నాయకులు

మేదరమెట్ల, ఏప్రిల్ 11: మండలంలోని తిమ్మనపాలెంకు చెందిన వైసీపీ నాయకులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేశారు. గురువారం తిమ్మనపాలెం సర్పంచ్ సాధినేని లక్ష్మికుమారి శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు ముసులూరి వెంకట్రావు, సాధినేని రఘుబాబు, ముసులూరి రమేష్‌బాబు, నూతలపాటి చలపతిరావు, పణిదం ఏడుకొండలు, బెల్లం రవీంద్రబాబు, తూమాటి హర్షవర్ధన్, సాధినేని బ్రహ్మం, సాధినేని రామకృష్ణ, ముసులూరి అఖిల్, సాధినేని శ్రీధర్‌బాబు, గాడిపర్తి వెంకటేశ్వర్లు తదితరులకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి కూటమికి మద్దతు ఇవ్వాల్సిన అ వసరం ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.


అద్దంకి: టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పూలే ఆశయసాధనకు కృషిచేయాలి

చీరాలటౌన్, ఏప్రిల్ 11: పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని చీరాల న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం స్థానిక గడియార స్థంభం కూడలిలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రమేష్‌బాబు, కొప్పోలు వాసుబాబు, మస్తాన్‌రావు, తారక్, రామకోటేశ్వరరావు. శంకర్, మణి నాగశయన తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సంతమాగులూరు గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు నివాళులర్పించారు. గ్రంథపాలకుడు బాదం విజయబాస్కరరెడ్డి మాట్లాడుతూ అంటరాని తనం నిర్మూలనకు కృషిచేసిన సంఘ సంస్కర్త పూలే అని అన్నారు. మహిళలకు విద్య కోసం ఆయన కృషిచేశారన్నారు.

అద్దంకిటౌన్: మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బంగ్లారోడ్డులోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్, నక్కా కాంతారావు, శ్రీనివాసరావు, హనుమంతరావు, నాగయ్య, వీరాంజనేయులు, వెంకట్రావు, అశోక్, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు అంబేడ్కర్ విగ్రహం సర్కిల్ ఆవరణంలో నిర్వహించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జైబీమ్ పేరుతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు.

చీరాల: మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం గడియార స్థంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అంతకుముందు వెంకటేష్, ఆయన సతీమణి గీత పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వెంకటేష్ పాల్గొన్నారు.

కూటమి గెలుపు రాష్ట్రానికి అవసరం


దేవినూతల నాయకులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కూటమి అభ్యర్థి కొండయ్య

చీరాల, ఏప్రిల్ 11: నియోజకవర్గంలో అందరి మన్ననలు పొందేవిధంగా అడుగులు వేద్దామని టీడీపీ, జనసే, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య చెప్పారు. గురువారం నియోజకర్గంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. టీడీపీ దేవినూతల గ్రామ అధ్యక్షుడు గోనబోయిన ఏడుకొండలు ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. వారి మెడలో కొండయ్య పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక గడియార స్థంభం సెంటర్లోని పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో కొండయ్య పాల్గొన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేటలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ డిక్లరేషన్‌తో ఒనగూరే ప్రయోజ నాలను వివరించారు. అంతకు ముందు చీరాల ఎంజీసీ మార్కెట్‌లో కొండయ్య శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు గెలివాల్సిన చారిత్రక అవసరాన్ని వివరించారు.

ఎన్డీఏ గెలుపు.. అభివృద్ధికి మలుపు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 11 : కూటమి గెలుపు అభివృద్ధికి మరో మలుపు. అందుకు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్, చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎం కొండయ్యలను గెలపించుకుందామని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయితీ పరిధిలో గురువారం రాత్రి నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి కృష్ణప్రసాద్, కొండయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా వెంకటేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

మార్టూరు, ఏప్రిల్ 11: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇస్తామని గాండీవ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఛైర్మన్ పి.శరత్ బాబు అన్నారు. గురువారం రాత్రి మార్టూరులోని విజయలక్ష్మి కల్యాణ మండపంలో కృషి జీవన్ ఆధ్వర్యంలో వ్యవసాయ సుస్థిరతకు ప్రకృతి సేద్య ప్రణాళికపై రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశానికి శరత్ బాబు అధ్యక్షత వహించగా, ప్రకృతి వనం ఫౌండర్ ఎంసీవీ ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం చేపట్టే విషయంలో రైతులకు అఖిల భారత కిసాన్ సంఘ్ కార్యనిర్వాహకులు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు అవగాహన కలిగించారు. అనంతరం పలువురు రైతులను సత్కరించారు. కార్యక్రమంలో జలగం కుమారస్వామి, రైతులు పాల్గొన్నారు.

నీటిని పంట పొలాలకు మళ్లిస్తే చర్యలు

పర్చూరు, ఏప్రిల్ 11: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మంచి నీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపేవిధంగా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పేర్కొన్నారు. సాగర్ కాలువ ద్వారా మంచినీటి అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటి విషయంపై అధికారులకు గురువారం పలు సూచనలు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల సారథ్యంలో మంచినీటి చెరువులను నింపేవిధంగా ఆదేశాలు జారీచేసినట్టు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పంట పొలాలకు నీటిని మళ్లిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు, పశువులకు తాగునీటికి ఇబ్బందిలేకుండా మంచినీటి కుంటలు, చెరువులను నింపే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తహసీల్దార్ పేర్కొన్నారు.

పఠనా నైపుణ్యాభివృద్ధికి పోటీ పరీక్షలు

పంగులూరు, ఏప్రిల్ 11: పాఠశాలస్థాయి నుంచి విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం పెంపొందించేందుకు పోటీపరీక్షలు ఎంతో ఉపకరిస్తాయని విద్యావేత్త పేర్ని వీరనారాయణ అన్నారు. మండలంలోని కోటపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పేర్ని సుబ్బయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం స్పెల్ బి పోటీపరీక్షలు నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీ పరీక్షలో రేణంగివరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉదయ్‌రెడ్డి, లోకేష్‌లు ప్రథమస్థానంలో నిలిచారు. కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శ్రావన్‌కుమార్, హేమశ్రీలు ద్వితీయ స్థానం, కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు పవన్, గోపి, నవీన్‌లు తృతీయ స్థానం పొందారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుబాబు, రామకోటిరెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాసరావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తిని పరామర్శించిన గొట్టిపాటి

పంగులూరు, ఏప్రిల్ 11: మండలంలోని తూర్పుతక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన పాలపర్తి సురేష్‌ను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సురేష్ గాయపడి వైద్యచికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సురేష్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట స్థానిక నేతలు కేవీ సుబ్బారావు, పచ్చా శ్రీను, గుర్రం ఆదిశేఖర్, మస్తాన్‌వలి, ఓబుల్‌రెడ్డి, జక్రయ్య, ఎనికపాటి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టుకు గాయాలు

మార్టూరు, ఏప్రిల్ 11: వాహనం ఢీకొని ద్విచక్రవాహనదారుడు కాకర్ల అంజి గాయపడిన సంఘటన గురువారం మధ్యాహ్నం జాతీయరహదారిపై కోలలపూడి క్రాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. ఒంగోలుకు చెందిన అంజి అనే వ్యక్తి స్కూటీపై చిలకలూరిపేట వెళుతుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు. సమాచారం అందుకున్న హైవే అంబులెన్సు అతనిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కొరిశ పాడుకు చెందిన 108 వాహనంలో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు.

వైసీపీకి గుణపాఠం చెప్పాలి

బల్లికురవ, ఏప్రిల్ 11 : అబద్ధపు హామీలతో అన్ని వర్గాలవారిని మోసం చేసిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్(బాబి) పిలుపునిచ్చారు. గురువారం రాత్రి మండలంలోని కోటవారిపాలెంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం మరలా అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అద్దంకి నియోజకవర్గంలో గతం కంటే అధిక మెజారిటీ సాధించేలా టీడీపీ కార్యకర్తలు పని చేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు వడ్లమూడి అరవింద కుమార్, వడ్లమూడి వెంకయ్య, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను మోసం చేసిన వైసీపీ

సంతమాగులూరు, ఏప్రిల్ 11: ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగ యువతను జగన్‌రెడ్డి మోసం చేశారని టీడీపీ యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ పేర్కొన్నారు. సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తనయుడు హర్షవర్ధన్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు, దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, చేవూరి వాసిరెడ్డి, జనసేన నాయకులు చల్లా కృష్ణ, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని వ్యక్తి అదృశ్యం

చీరాలటౌన్, ఏప్రిల్ 11: మతిస్థిమితం సరిలేని డొక్కా నవీన్(23) అదృశ్యమయ్యాడు. మునిసిపల్ పరిధిలోని విఠల్‌నగర్‌లో ఉండే కుటుంబసభ్యులు ఇంటి పరిసరాల్లో వెతికి ఆచూకీ లభ్యం కాకపోవడంతో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి రవికుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్‌సైకిల్‌ను ఢీ కొట్టిన లారీ.. మహిళ మృతి

అద్దంకి, ఏప్రిల్ 11: మలుపు తిరిగే లారీ మోటార్‌సైకిల్, ట్రాక్టర్‌లను ఢీ కొట్టడంతో భార్య మృతి చెందగా, భర్తకు గాయాలయ్యాయి. మరో వ్యక్తికి కూడా బలమైన గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి మండలం కలవకూరు పంచాయతీ పరిధిలోని గుర్రంవారిపాలెంకు చెందిన భార్యాభర్తలు పాలపర్తి రేణుక, సుబ్బారావు శింగరకొండ వద్ద భవనాసి చెరువులో గురువారం ఉదయం చేపలు పట్టుకొని అద్దంకి పట్టణంలోకి మోటార్‌సైకిల్‌పై వస్తూ ద్వారకా నగర్ సమీపంలో నామ్ రోడ్డుపై ఆగారు.

పట్టణంలో నుంచి వచ్చిన లారీ ద్వారకానగర్ వద్ద మరలా పట్టణంలోకి వచ్చేందుకు మలుపు తిరుగుతూ మోటార్‌సైకిల్‌తో పాటు సమీపంలో ఉన్న ట్రాక్టర్‌ను కూడా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్య పాలపర్తి రేణుక (36) అక్కడికక్కడే మృతి చెందగా, భర్త సుబ్బారావు, ట్రాక్టర్ సమీపంలో నిలబడి ఉన్న ముండ్లమూరు మండలం ఉమామహేశ్వరపురం అగ్రహారంకు చెందిన గుజ్జుల శ్రీనుకు గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన శ్రీనును ఒంగోలు వైద్యశాలకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీస్‌లు పరిశీలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రత్నకుమారి తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి మృతి

అద్దంకి, ఏప్రిల్ 11: ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు .. అద్దంకి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఉదయం నుంచి ఓ వృద్ధుడు పడుకొని ఉన్నాడు. సాయంత్రానికి బస్టాండ్‌లోని బల్లల మీద మృతి చెంది ఉన్నాడు. మృతుడి జేబులో జి.వెంకటేశ్వర్లు అనే స్లిప్పు ఉంది. 60 సంవత్సరాలకు పైగా వయస్సు ఉంటుందని భావిస్తున్నారు. వైద్యశాలకు సంబంధించి పత్రాలు ఉన్నాయి. వైద్యం కోసం వచ్చి ఆర్టీసీ బస్టాండ్‌లో అనారోగ్యంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపాలి

- రాష్ట్ర అభ్యున్నతే కూటమి లక్ష్యం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, ఏప్రిల్ 11: నిరంకుశ అవినీతి పాలన అంతం కోసం ప్రజలందరూ ఏకం కావాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వైసీపీ నిరంకుశ, విధ్వంస ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామన్నారు. గురువారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.క్షరాష్ట్ర ప్రగతి, అభ్యున్నతి, భావితరాల భవిష్యత్తు కోసం మూడు పార్టీలు కలిసికట్టుగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాల్సిన అధికార పార్టీ నేతలు డబ్బు సంపాదన కోసం, ఆధిపత్యం కోసం పోటీపడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నామంటూ ప్రకటనలను గుప్పిస్తూ పది రూపాయలు ఇచ్చి వేల రూపాయలను పన్నుల రూపంలో కాజేస్తూ ప్రజలను గుల్లచేస్తుందన్నారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి రాజకీయ జీవితం లేకుండా ఇంటికి సాగనంపాలన్నారు. సమన్వయంలో పనిచేసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఎన్‌డీఏ కూటమి ఆవశ్యకత ఉందన్నారు. పర్చూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఏలూరి సాంబశివరావును మూడోసారి కూడా గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జనసైనికులు మద్దతు తెలిపారు. గురువారం ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఇన్‌చార్జ్ పెద్దపూడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దుద్దుకూరు గ్రామం నుంచి పలువురు టీడీపీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కంచర్లపల్లి వేణు, పసుపులేటి రాంబాబు, వేరువా పోలయ్య, కంచనపల్లి హరిష్, వెంకట్రావు, కొక్కిరాల కృష్ణ, గుద్ది దుర్గా వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ద్రోణాదుల గ్రామానికి చెందిన జనసైనికులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపినవారిలో పసుపులేటి వెంకటరావు, పసుపులేటి శ్రీనివాసరావు, కోటగిరి రామకృష్ణ, హరిదాసుల శ్రీనివాసరావు, కోటగిరి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

వైసీపీ ఆర్యవైశ్య నేతలు టీడీపీలో చేరిక

మార్టూరు, ఏప్రిల్ 11: వైసీపీకి చెందిన మార్టూరు గ్రామంలోని ఆర్యవైశ్య నేతలు గురువారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ ఆయన పార్టీ కండువాలను మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మద్దు హరిసీతారామయ్య (నాని), పద్మనాభుని ఫణీంద్ర కుమార్, అరవపల్లి నాగేశ్వరరావు, నారాయణం జగదీశ్, ఎక్కుల విష్ణువర్ధన్, గేట్ల భానుప్రకాష్, కనమర్లపూడి పవన్, కనమర్లపూడి మహేష్, అరవపల్లి మణికంఠ, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గుర్రం శ్రీను, కామినేని జనార్దన్, కాకోలు వెంకటేశ్వర్లు, గన్నవరం బుడే, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు


పర్చూరు మార్కెట్ యార్డులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అద్దంకి, ఏప్రిల్ 11: ముస్లింలు రంజాన్‌ను గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలువురు ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ఉండి గురువారం రంజాన్ పండుగ ను జరుపుకున్నారు. మసీద్‌లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దాన ధర్మాలు చేశారు. అద్దంకి పట్టణంలోని శింగరకొండ రోడ్డు, ఒంగోలు రోడ్డు తదితర ప్రాంతాలు, మండలంలోని పలు గ్రామాలలో ముస్లింలు ఈద్గాల వద్ద ప్రార్థనల్లో పాల్గొన్నారు.

బల్లికురవలో.. బల్లికురవ, ఏప్రిల్ 11: ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండగను గురువారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత నెలరోజుల నుంచి ఉపవాస దీక్షలు చేసిన పలువురు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలతో ముగించారు. మండలంలోని కొణిదెన, కొప్పెరపాడు, చెన్నుపల్లి, బల్లికురవ, గుంటుపల్లి, ముక్తేశ్వరం, వైదన, కొమ్మినేనివారిపాలెం తదితర గ్రామాలలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పండుగ సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా అలంకరించారు.

చినగంజాంలో.. చినగంజాం, ఏప్రిల్ 11: మండల పరిధిలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చినగంజాం, కడవకుదురు గ్రామాల్లోని ముస్లింలు ఈద్గా, మసీదుల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు, హిందువులు ఆప్యాయంగా పలకరించుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చినగంజాం గ్రామంలో మసీదుపేట, ఇస్లాంపేటల పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అధికసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. మసీదులు, ఈద్గాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.


అద్దంకిలో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

పర్చూరులో.. పర్చూరు, కారంచేడు, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినాన్ని మండలంలోని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాగులపాలెం, ఉప్పుటూరు, పోతుకట్ల, చెరుకూరు, నూతలపాడు, తదితర గ్రామాల్లో మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కారంచేడు మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దగ్గుబాడు, కారంచేడు, స్వర్ణ, కుంకలమర్రు తదితర గ్రామాల్లోనూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మార్టూరులో.. మార్టూరు, ఏప్రిల్ 11: రంజాన్ పర్వదినాన్ని మార్టూరు, యద్దనపూడి మండలాల్లో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మార్టూరులో మండల కాంప్లెక్స్ వద్ద ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. మార్టూరుకు చెందిన షేక్ ఫరూక్ యువకులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగా ఏలూరి సాంబశివరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, యద్దనపూడి మండలంలోని పూనూరు జడ్పీ హైస్కూల్ ఆవరణలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కోనంకిలో వైసీపీ కోటకు బీటలు

- టీడీపీలో చేరిన చెంగలయ్య వర్గీయులు
- సొంత ఊరిపై పట్టుబిగిస్తున్న ఏలూరి


కోనంకిలో ఏలూరి సమక్షంలో టీడీపీ చేరిన వైసీపీ నేతలు, ఎడ్ల బండిపై ప్రచారం చేస్తున్న ఏలూరి

మార్టూరు, ఏప్రిల్ 11: మార్టూరు మండలం కోనంకి గ్రామంలో వైసీపీ బలహీనపడుతోంది. రోజురోజుకు ఈగ్రామంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంటున్నది. గ్రామంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ డెయిరీ చైర్మన్, సీనియర్ నాయకుడు ఉప్పలపాటి చెంగలయ్య నాయకత్వంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అయితే, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. గత కొన్నిరోజుల నుంచి వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ వైపు క్యూ కడుతున్నారు.

కోనంకి ఏలూరి సాంబశివరావు సొంత గ్రామం. 2014, 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏలూరి విజయం సాధించినప్పటికి గ్రామంలో చెంగలయ్య నాయకత్వంలో వైసీపీతో గట్టి పోటీని ఎదుర్కొన్నారు. దాంతో ఈ ఎన్నికల్లో గ్రామంపై ఏలూరి ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని టీడీపీ నాయకులు కోటపాటి సురేష్, ఉప్పలపాటి చక్రపాణి, లీలా కృష్ణమూర్తి తదితరుల పర్య వేక్షణలో స్నేహపూర్వ వాతావరణ దిశగా సమాలోచన చేశారు. ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోనంకి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి వన్‌సైడ్‌గా ప్రజల మద్దతు పొందే దిశగా ఏలూరి ఎక్కుపెట్టిన బాణాలు గురితప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటున్నాయి. .అందుకు నిదర్శనమే గత నాలుగురోజులు క్రితం వైసీపీకి చెందిన వారు, ముఖ్యంగా చెంగలయ్య మద్దతుదారులతోపాటు బంధువులు కూడా ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమే. అంతేగాకుండా గురువారం రాత్రి గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షులు జరుగుల సాంబయ్యతో పాటు పెంట్యాల శ్రీనివాసరావు, నాయుడు రమేష్, వరికల్లు నాగేశ్వరరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, కొర్రపాటి పెద్దబ్బాయి, నాయుడు స్వామి, నాయుడు శ్రీనివాసరావు, నల్లూరి కొండయ్య, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు, చెంగలయ్య వర్గీయులు భారీగా ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈనేపథ్యంలో సొంత గ్రామమైన కోనంకి గ్రామంలో వ్యక్తిగతంగా ఏలూరికి, పార్టీ పరంగా తెలుగుదేశం పార్టీకి పట్టు పెరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది

కోనంకిలో ఏలూరి ఎన్నికల ప్రచారం

కోనంకి గ్రామంలో గురువారం రాత్రి ఏలూరి సాంబశివరావు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రజానీకం, మహిళలు సాంబశివరావుకు హారతులు ఇచ్చి నుదుట కుంకుమదిద్ది స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై ఏలూరి ర్యాలీగా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు అపూర్వ స్వాగతం పలికారు. ఏలూరి ఎన్నికల ప్రచారం తో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో కొర్రపాటి కాజారావు, వీరవల్లి అప్పారావు, తాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో.. మార్టూరు, ఏప్రిల్ 11: మార్టూరులో గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15, 16 వ బూత్‌లలో బాలాజీ అపార్ట్‌మెంట్, ఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లలో టీడీపీ కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కామినేని జనార్దన్, తగెడ్ల ఆంజనేయులు, జంపని శ్రీను, గొట్టిపాటి వెంకట్రావు, రమాదేవి పాల్గొన్నారు.